- చేవెళ్ల, భువనగిరి ఎంపీ స్థానా లను కైవసం చేసుకునేలా వ్యూహ రచన
- చేవెళ్ల లోక్‌సభ పరిధిలో మెజార్టీ స్థానాల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలే ప్రాతినిథ్యం
- తెలంగాణ భవన్‌లో చేవెళ్ల పార్లమెంట్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించిన బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- మూడోసారి గులాబీ జెండా ఎగిరేలా రంగారెడ్డి, వికారాబాద్ ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేసిన కేటీఆర్

# లోక్‌సభ స్థానాలపై.. గులాబీ గురి



రంగారెడ్డి, డిసెంబర్ 25 (నమస్తే తెలంగాణ) : 'రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల, భువనగిరి లోక్‌సభ స్థానాలపై గులాబీ పార్టీ గురి పెట్టింది. ఎలాగైనా ఈ స్థానాలను గెలుచుకోవాలని బీఆ రెస్ పార్టీ ఇప్పటినుంచే వ్యూహ రచన చేస్తున్నది. చేవెళ్ల పార్ల మెంట్ పరిధిలో ప్రాతినిథ్యం వహిస్తున్న మెజార్టీ ఎమ్మెల్యేలు బీఆర్‌ఎస్ పార్టీకి చెందినవారే ఉండగా.. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు 98వేల మెజార్టీ ఓట్లు పోల య్యాయి. ఇదే జోరుతో చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటా లని పార్టీ ముఖ్య నేతలు భావిస్తున్నారు. భువనగిరి లోక్‌సభ ఎన్నికల్లోనూ ఒకసారి బీఆర్‌ఎస్ గెలుపొందడంతో ఈ స్థానం పైనా బీఆర్‌ఎస్ గురిపెట్టింది. సోమవారం హైదరాబాద్‌లోని బీఆర్‌ఎస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమా వేశాన్ని నిర్వహించి రంగారెడ్డి, వికారాబాద్ ప్రజాప్రతినిధు లకు దిశానిర్దేశం చేశారు. చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగరాలని ఆకాంక్షించారు.'

### చేవెళ్ల.. బీఆర్‌ఎస్‌కే ఛాన్స్

2009లో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ఏర్పాటైంది. రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల, మహేశ్వరం, రాజేంద్రనగర్, శేరి లింగంపల్లి, వికారాబాద్ జిల్లాలోని వికారాబాద్, తాండూరు, పరిగి అసెంబ్లీ సెగ్మెంట్లు ఈ లోక్‌సభ పరిధిలో ఉన్నాయి. జన రల్ కేటగిరీలో ఉన్న ఈ స్థానానికి ఇప్పటివరకు మూడుసార్లు జరిగిన ఎన్నికల్లో ఒకసారి కాంగ్రెస్, రెండు సార్లు బీఆర్‌ఎస్ విజయం సాధించింది. 2019లో బీఆర్‌ఎస్ నుంచి పోటీచేసి గెలుపొందిన గడ్డం రంజిత్‌రెడ్డి ఈసారి కూడా ఇదే స్థానం నుంచి ఎన్నికల బరిలో ఉంటున్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరి ధిలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉండగా.. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నాలుగు స్థానాల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలే ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఈ అనుకూల పరిస్థితుల్లో మరో సారి ఈ స్థానాన్ని గెలుచుకోవాలని బీఆర్‌ఎస్ చూస్తున్నది.

### టార్గెట్.. భువనగిరి

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఈసారి పాగా వేయాలని బీఆర్‌ఎస్ ప్రణాళికలు రచిస్తున్న. 2009లో ఏర్పా టైన ఈ పార్లమెంట్ నియోజకవర్గానికి ఇప్పటివరకు మూడు సార్లు ఎన్నికలు జరుగగా.. ఒకసారి బీఆర్‌ఎస్, రెండుసార్లు కాంగ్రెస్ గెలుపొందింది. ఈ పార్లమెంట్ పరిధిలో నల్లగొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాలకు చెందిన భువన గిరి, ఆలేరు, మునుగోడు, తుంగతుర్తి, నకిరేకల్‌తోపాటు జన గామ జిల్లాలోని జనగామ, రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీం పట్నం సెగ్మెంట్లు ఉన్నాయి. మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ ఎమ్మె ల్యేలు ఉన్నప్పటికీ.. బీఆర్‌ఎస్ పార్టీ బలంగా ఉంది. ఈసారి ఈ స్థానాన్ని ఎలాగైనా కైవసం చేసుకోవాలని బీఆర్‌ఎస్ పార్టీ ఇప్పటినుంచే దృష్టి పెట్టింది. బలమైన నేతను ఇక్కడి నుంచి బరిలో నిలిపేలా ఆలోచన చేస్తున్నది.

### చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై గులాబీ జెండా ఎగరాలి

చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగు రాలని బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆకాంక్షించారు. గెలుపే లక్ష్యంగా నేతలు పనిచేయా లని కేటీఆర్ ఈ సమావేశంలో దిశానిర్దేశం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీఆర్‌ఎస్ పార్టీ 98వేల ఓట్ల లీడ్‌తో ఉన్నదని, ఇది బీఆర్‌ఎస్‌కు అనుకూలాంశమని పేర్కొ న్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో చూపిన స్ఫూర్తిని పార్లమెంట్ ఎన్నికల్లోనూ కనబర్చాలని కోరారు. ఎన్నికల్లో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. సమావే శంలో మాజీ మంత్రులు సబితారెడ్డి, మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యాదయ్య, ప్రకాశ్‌గౌడ్, గాంధీ, మాజీ ఎమ్మెల్యేలు మహేశ్‌రెడ్డి, ఆనంద్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్ హామీల వైఫల్యాలే ప్రచారాస్త్రంగా..

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కర్ణాటక ఫార్ములాను తెలంగాణలో అమలు చేసి ఆరు గ్యారెంటీల హామీతో కాంగ్రెస్ పార్టీ గెలుపొందింది. ఆచరణ సాధ్యం కాని హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ అపసోపాలు పడుతున్నది. రైతు బంధు సాయాన్ని సైతం రైతులకు అందజేయడంలో చతికిలపడింది. ఈ వైఫల్యాలనే జనాల్లోకి తీసుకెళ్లి తమకు అనుకూలంగా మల్చుకోవాలని బీఆర్‌ఎస్ సంకల్పిస్తున్నది. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం పట్ల నేటికీ ప్రజల్లో ఆదరణ ఉన్నదని, లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు తమ వైపే ఉంటారన్న నమ్మకంతో బీఆర్‌ఎస్ పార్టీ ఉంది.

# దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి



వికారాబాద్, డిసెంబర్ 25 : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన, ఆరు గ్యారెంటీల అమలు కోసం ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు అర్హుల నుంచి దరఖా స్తుల స్వీకరణ కోసం ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టిందని, అందుకోసం జిల్లావ్యాప్తంగా అధి కారులు ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ నారాయ ణరెడ్డి అన్నారు. సోమవారం గూగుల్ మీట్ ద్వారా జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా అధికా రులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సి పల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ ప్రత్యే కంగా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించ డానికి అధికారులందరూ సిద్ధంగా ఉండాలని.. నియోజకవర్గం, మండల, మున్సిపల్, గ్రామస్థా యిల్లో ప్రత్యేక అధికారుల బృందాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 6 గంటల వరకు రోజూ రెండు దఫాలుగా దరఖాస్తులు స్వీక రించాలన్నారు. ప్రజలకు చేరువగా పాలన అందించడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రజాపా లన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు దశలవారీగా సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీలు అందించడం కోసం ఈ పథకాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని వివరిం చారు. దరఖాస్తుదారుల సౌకర్యార్థం మహిళలకు రెండు కౌంటర్లు, పురుషులకు ఒక కౌంటర్ చొప్పున వేర్వేరుగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, వారికి కావలసిన కుర్చీలు, టెంట్లు, తాగు నీరు లాంటి సదుపాయాలు సమకూర్చాల న్నారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణకు ఒక రోజు ముందు ప్రతి గ్రామం, వార్డుల్లో దండోరా (టామ్ టామ్) వేయించి, సామాజిక మాధ్య మాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాల న్నారు. అన్ని గ్రామ, పట్టణ స్థాయిల్లోని అన్ని వార్డుల్లో సభలు నిర్వహించాలన్నారు. కార్యక్రమాలు నిర్వహించబోయే తేదీలు, సమయాలను ముందస్తుగా ప్రజలకు తెలియజే యాలని సంబంధిత అధికారులను ఆయన ఆదే శించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వారికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామ సభలకు వచ్చే ప్రజలు తమ దరఖాస్తులను పూర్తి చేసుకుని వచ్చేటట్లు చూడాలన్నారు. అన్ని పథ కాలకు ఒకటే దరఖాస్తు ద్వారా స్వీకరించాలని తెలిపారు. ప్రతి టీంలో రెవెన్యూ, గ్రామ పంచా యతీ, అగ్రికల్చర్, పౌర సరఫరాలు, హెడ్మాస్టర్లు, ఎంఈవోలు, విద్యుత్, వైద్య శాఖల అధికారులు ఉండాలన్నారు. ఎనిమిది రోజుల పని దినాల్లో ప్రతిరోజూ రెండు గ్రామాల చొప్పున కార్యక్ర మాలు నిర్వహించాలన్నారు. ప్రజలకు ఇబ్బం దులు కలుగకుండా గ్రామ సభలు నిర్వహించి అవసరం మేరకు కౌంటర్లను ఏర్పాటు చేసుకో వాలని సూచించారు. గ్రామ సభల్లో అన్ని శాఖల అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులను ఆహ్వా నించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్పీ కోటిరెడ్డి, డీఎస్పీలు, జిల్లా అధికారులు, మండ లస్థాయి అధికారులు పాల్గొన్నారు.



## రంగారెడ్డి కలెక్టర్‌గా గౌతమ్ బాధ్యతల స్వీకరణ

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 25 : రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా గౌతమ్ పోట్రు సోమవారం పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఉదయం 10:50 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయం వద్దకు చేరుకున్న నూతన జిల్లా పాలనాధికారికి అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన చాంబర్‌కు చేరుకున్న గౌతమ్ కలెక్ట ర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారిని ఆయన చాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు.

## సెంట్రల్ ఫిలిం సర్టిఫికేషన్ సభ్యుడిగా నారాయణరెడ్డి

తాండూరు, డిసెంబర్ 25 : సెంట్రల్ బోర్డు ఫిలిం సర్టిఫికేషన్ సభ్యుడిగా వికారాబాద్ జిల్లా యాలాల మండలం కోకట్ గ్రామానికి చెందిన ప్యాట నారాయణరెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు ఆయన తెలిపారు.



సెంట్రల్ బోర్డు ఫిలిం సర్టిఫికేషన్ సభ్యుడిగా రెండేండ్ల పదవీ కాల ముంటుందన్నారు. కేంద్రమిచ్చిన పదవికి న్యాయం చేస్తామని పేర్కొన్నారు.

## పక్కా ప్రణాళికతో రూపొందించాలి

**రంగారెడ్డి కలెక్టర్ గౌతమ్ పోట్రు**



అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 25 : రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల ఆర్థిక ప్రగతి పెంచేందుకు చేపట్టిన బృహత్తర ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పక్కా ప్రణాళిక రూపొందించాలని రంగారెడ్డి కలెక్టర్ గౌతమ్ పోట్రు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజాపాలన కార్యక్రమ అమలుకు రూపొందించాల్సిన ప్రణాళికపై జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు చేపట్ట నున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజల చెంతకు తీసుకువెళ్లేందుకు పక్కా ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. ముందుగా 1000 లోపు జనాభా గ్రామాలను తీసుకోవాలని, ప్రతి కుటుంబం నుంచి ఒక దర ఖాస్తు అందేలా రోజుకు రెండు గ్రామాల చొప్పున ప్రతి గ్రామపంచాయతీలోనూ సమావే శాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వారం వరకు దరఖాస్తులు తీసుకుంటామని ప్రజలకు వివరించాలన్నారు. తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఎంఈవోలు, డిప్యూటీ తహసీల్దార్లు టీంలుగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ప్రతి వంద కుటుంబాలకు ఒక్క కౌంటర్ చొప్పున ఐదు కౌంటర్లు ప్రతి పంచాయతీలో ఏర్పాటు చేయాలన్నారు. 28, 29 తేదీల్లో చిన్న గ్రామపంచాయతీలు తీసుకుని 30వ తేదీ నుంచి పెద్ద గ్రామపంచాయతీలను ప్రణాళికలోకి తీసు కోవాలన్నారు. జిల్లాలో మున్సిపాలిటీలు, వార్డు లవారీగా సమావేశాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రజాపాలన ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందన్నారు. దరఖాస్తులను ప్రభుత్వమే ప్రజలకు అందజే స్తుందని.. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు అర్హులైనవారు దరఖాస్తులు అందించాల్సి ఉంటుందన్నారు. ప్రజా పాలనపై ప్రతి గ్రామంలో మున్సిపల్ వార్డుల్లో విస్తృత ప్రచారం చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదే శించారు. అన్ని సంబంధిత శాఖల సమన్వ యంతో పనిచేసే ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. కార్య క్రమంలో అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లాలోని ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.